# అష్టలక్ష్మి దేవాలయము

(రి.నెం. 528/2011)

(కంచి కామకోటి పీఠమువారి ఆధ్వర్యములో)

వాసవి కాలని, హైదరాబాద్-102, ఫోన్: 040-24030888 , 8297558888




## 28వ ఇష్టి సహిత బ్రహ్మోత్సవములు

09-05-2024, గురువారము నుండి 15-05-2024, బుధవారము వరకు

## వాత్సల్యాది గుణోజ్జ్వలాం భగవతీం వందే జగన్మాతరమ్ ।

### శ్లో॥ అష్టలక్ష్మీసమేతాయ అష్టైశ్వర్య ప్రదాయినే శ్రీమన్నారాయణాయాస్తు స్వామినే నిత్యమంగళమ్

లోక కళ్యాణము కోసము ఋషులు కంటికి కనబడని ఆ దైవాన్ని ధ్యానములో దర్శించారు. మనలాంటి వారి కోసము అలా దర్శించిన భగవంతుని రూపాన్ని, వాహనాలను వారి భంగిమలను కనులకు చూపే విధముగా శ్లోకాలతో ఆగమశాస్త్రములో వర్ణించారు. వాటిని శిలా ప్రతిమలలో చెక్కి మనందరికీ ఆ పరమాత్మ రూపాన్ని దర్శింప చేశారు. అలాంటి ప్రతిమలలో భగవత్‌శక్తి ఎలా తీసుకురావాలో ఆ ప్రక్రియలనన్నింటిని ఆగమశాస్త్రము చెప్పింది. అలా ప్రాణప్రతిష్ఠ జరిపిన తరువాత ఆ దైవ మందిరముగా మారి భక్తులకు కల్పవృక్షమౌతాయి. మన భారతదేశము వేద భూమి కదా! ఇక్కడ దేవాలయములు 3 విధములుగా ఉన్నాయి. 1.స్వయం వ్యక్తములు (సాక్షాత్తు తానే స్వయముగా వచ్చి వెలసిన క్షేత్రములు. తిరుపతి, శ్రీరంగం ఇత్యాదులు 2. ఋషి ప్రతిష్ఠ మహర్షులు దయతో ప్రతిష్ఠచేసిన పుణ్యక్షేత్రాలు 3.భక్తుల కోరిక మేర నిగమాగమాలతో శాస్త్రోక్తముగా ఉపచారములతో ప్రతిష్ఠించుకున్నవి. ఇవన్నీ భక్తుల విశ్వాసం మేర వారి వారి ధర్మబద్ధమైన కోరికలను తప్పకనెరవేర్చుచున్నవే. ఇదే విధముగా మన భాగ్యనగరంలో పరమపూజ్యులైన పరమహంస పరివ్రాజకాచార్యులు శ్రీశ్రీశ్రీ జయేంద్రసరస్వతిస్వామి, శ్రీశ్రీశ్రీవిజయేంద్ర సరస్వతిస్వామి మరియు శ్రీపద్మవిభూషిత శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయరుస్వామివారి కరకమలములతో అష్టలక్ష్మీ సమేత శ్రీమన్నారాయణస్వామి వారిని ప్రతిష్ఠించారు. 27 సం॥లు గా ఈ దేవాలయములో ఎన్నో వైభవోపేతమైన ఉత్సవములు జరుగుతూ భక్తుల పాలిట కల్పతరువుగా విరాజిల్లుచున్నది. ప్రతి ఏటా ఎంతో వైభవముగా బ్రహ్మోత్సవములు జరుగుతాయి భక్తులకు ఎంతో ఆనందాన్ని ప్రసాదిస్తాయి. బ్రహ్మోత్సవములలో యాగశాల విధులు, ఇష్టులు కుంభార్చనలు, వేద ఇతిహాస దివ్యప్రభంధ పారాయణాలు. వాహన తిరువీధి ఉత్సవములు మంగళవాయిద్యములతో కార్యక్రమములు ఆరంభమౌతాయ సాంస్కృతికకార్యక్రమములు,వచ్చిన భక్తులందరికి తదియారాధన ప్రసాదాలు ఇలా ఎన్నో వైభవమైన కార్యక్రమములు అష్టలక్ష్మీదేవాలయ బ్రహ్మోత్సవములలో జరుగు చున్నవి. 28 వ బ్రహ్మోత్సవములు ఈ క్రోధి నామ సం॥ వైశాఖ శుద్ధపాడ్యమి ఉపరి విదియ 09-05-2024 గురువారము నుండి శుద్ధ సప్తమి15-05-2024 బుధవారము వరకు బ్రహ్మోత్సవ సహిత ఇష్టిహవనము లను శ్రీపాంచారాత్ర దివ్యాగమోక్త ప్రకారముగా పాంచాహ్నిక దీక్షతో ఆలయ ప్రధానార్చకులు ఉ॥వే॥ శ్రీమాన్ మరింగంటి రాఘవాచార్యస్వామివారి ఆధ్వర్యములో అత్యంత శోభాయమానముగా నిర్వహించబడుచున్నవి. కావున భక్తులందరూ ఈఉత్సవములో అన్వయించు కొని శ్రీఅష్టలక్ష్మీ సమేత శ్రీమన్నారాయణస్వామివారి అనుగ్రహమును పొంది, తరించగలరు.

## నిత్య కార్యక్రమాలు

**వైశాఖ శుద్ధ పాడ్యమి ఉపరి విదియ 09-05-2024 గురువారము నుండి**
**వైశాఖ శుద్ధ సప్తమి 15-05-2024 బుధవారము వరకు.**

సుప్రభాతసేవ, పంచాంగశ్రవణం. అనంతరం ప్రాత:రారాధన, గోష్ఠి అనంతరం ప్రధాన యాగశాలయందు మరియు ఇష్టియాగశాల యందు శాంతి పాఠము,ద్వార తోరణపూజ, ధ్వజ కుంభారాధన, మూలమంత్ర హోమములు, ఉత్సవమూర్తులకు తిరుమంజనం, వాహనసేవ బలిహరణ, నివేదన, హారతి, మంత్రపుష్పం, శాత్తుముఱై, తీర్థప్రసాద గోష్ఠి.

సా॥ శ్రీవిష్ణుసహస్రనామ స్తోత్రపారాయణం, మూలమంత్రహోమము, బలిహరణ, వాహనసేవ, హారతి, మంత్రపుష్పం, తీర్థప్రసాద గోష్ఠి.

### వైశాఖ శుద్ధ పాడ్యమి, ఉ.విదియ 09-5-2024 గురువారము



**ఉ॥ గం.9:00 లకు ఉత్సవాఙ్గస్నపనం,**
**సా॥ గం.5:00 ల నుండి రాత్రి గం.9:00ల వరకు**

మంగళవాద్య పురస్సర ఉత్సవానుజ్ఞ, స్వస్తివాచనం,శ్రీవిష్వక్సేనారాధన, పుణ్యాహవాచనం, ఋత్విగ్వరణం,మృత్సంగ్రహణము, అంకురార్పణ, ధ్వజపటాధివాసం, హోమం, హారతి, మంత్రపుష్పం, తీర్థప్రసాద గోష్ఠి, **తిరుచ్చి పల్లకిసేవ.**

## వైశాఖ శుద్ధ తదియ 10-5-2024 శుక్రవారము



ఉ॥ గం.5:00ల నుండి మ॥ గం.01:00 వరకు ప్రాబోధిక అనంతరం
ద్వారతోరణ, ధ్వజకుంభారాధన,మూర్తి కుంభస్థాపన, అగ్ని ప్రతిష్ఠ, హోమం,
ధ్వజారోహణ, బలిప్రదానం. ఇష్టిశాలలో శ్రీలక్ష్మీనారాయణేష్టి
సంతానము లేనివారికి, సంతానప్రాప్తి కొరకు ధ్వజారోహణ సమయములో
గరుడ ప్రసాదము ఇవ్వబడును. గరుడప్రసాదం స్వీకరించే దంపతులు
శ్రీమాన్ యజ్ఞాచార్యులు వారు చెప్పిన పద్ధతులు అనుసరించ వలయును,
శేషవాహనసేవ ప్రధాన యాగశాలలో మరియు ఇష్టిశాలలో పూర్ణాహుతి
సా ॥ గం.5:00 ల నుండి రా॥ గం.10:00 వరకు: భేరిపూజ, దేవతాహ్వానం,
మూలమంత్రహోమం, హంసవాహనసేవ



## వైశాఖ శుద్ధ చవితి 11-5-2024 శనివారము

ఉ॥ గం.5:00ల నుండి మ॥ గం.01:00 వరకు: ప్రాబోధిక అనంతరం
ద్వారతోరణ, ధ్వజకుంభారాధన హోమం, ఇష్టి శాలలో శ్రీనరసింహేష్టి
చక్రాబ్జమండల రచన, ఆరాధన, మూలమంత్ర హోమం, గం.9:00 లకు ఉత్సవమూర్తులకు
తిరుమంజనం, ఉ॥ గం.11:00లకు ప్రధాన యాగశాలలో మరియు ఇష్టిశాలలో పూర్ణాహుతి
సూర్యప్రభ వాహనసేవ
సా॥గం.5:30ని॥లకు మూలమంత్ర హవనము,పూర్ణాహుతి,
గజవాహనసేవ, చంద్రప్రభ వాహనసేవ, ఎదురుకోలు ఉత్సవం.



## వైశాఖ శుద్ధ పంచమి 12-5-2024 ఆదివారము

ఉ॥ గం.5:00ల నుండి మ॥ గం.01:00 వరకు: ప్రాబోధిక అనంతరం
యాగశాలలో ద్వారతోరణ, ధ్వజకుంభారాధన, హోమములు
**ఉ॥9:00 లకు ఉత్సవమూర్తులకు అభిషేకం, ఇష్టి శాలలో శ్రీవరాహేష్టి.**
ఉ॥గం.10:30ని॥లకు శ్రీజగద్గురు ఆదిశంకరాచార్య జయంతి మహోత్సవము,
**హనుమత్‌వాహనసేవ** ఉ॥ గం.11:00లకు ప్రధాన యాగశాలలో మరియు ఇష్టిశాలలో పూర్ణాహుతి
సా ॥ గం.5:00 లకు యాగశాలలో హోమములు, పూర్ణాహుతి, గరుడవాహనసేవ
సా॥ గం.7:00లకు శ్రీలక్ష్మీనారాయణ కళ్యాణమహోత్సవము, అశ్వవాహనసేవ, దోపోత్సవం.



## వైశాఖ శుద్ధ షష్ఠి 13-5-2024 సోమవారము

ఉ ॥ గం.5:00 నుండి మ॥ గం.01:00 వరకు: ప్రాబోధిక చతుస్థానార్చన,
హోమములు.ఇష్టి శాలలో శ్రీహయగ్రీవేష్టి
ఉ॥ గం.9:00ని॥లకు ఉత్సవమూర్తులకు అభిషేకం, సింహవాహనసేవ
భగవద్రామానుజుల వారి జయంతి చందనగోష్ఠి
ఉ॥గం॥11:00లకు ప్రధాన యాగశాలలో మరియు ఇష్టిశాలలో పూర్ణాహుతి
**సా॥ గం.5:00ల నుండి సాయమారాధన, హోమం, బలిహరణ,**
**సా॥గం. 7:00లకు** పెద్దరథోత్సవం,



## వైశాఖ శుద్ధ సప్తమి 14-5-2024 మంగళవారము

ఉ॥గం.5:00ల నుండి మ॥గం.1:00ల వరకు ప్రాబోధిక, ఇష్టిశాలలో శ్రీసుదర్శనేష్టి, చతుష్టానార్చన
ప్రధాన యాగశాలలో మరియు ఇష్టిశాలలో ద్వారతోరణ, బలిప్రధానము అనంతరము ప్రధాన యాగశాలలో
మరియు ఇష్టిశాలలో మహా పూర్ణాహుతి, చూర్ణోత్సవం, చక్రతీర్థం, కల్పవృక్షవాహనసేవ
సా॥ గం.5:00ల నుండి రాత్రి గం.10:00 వరకు:
దేవతోద్వాసన, శ్రీపుష్పయాగము, సప్తావరణము, ద్వాదశారాధన, హారతి



## వైశాఖ శుద్ధ అష్టమి 15-5-2024 బుధవారము

ఉ ॥ గం.6:30ని॥లకు ప్రాబోధిక అష్టోత్తర శత కలశాభిషేకము (108 వెండి కలశములతో)
అలంకరణ, రాజభోగ నివేదన, శాత్తుముఱై, కుంభ ప్రోక్షణ,
తీర్థ ప్రసాదగోష్ఠి, ఋత్విక్ సన్మానము, యజమానులకు ఆశీర్వచనము.
సా॥గం.7:00లకు చిన్నరథోత్సవం



## సర్వదారిద్ర్య శమనానికి

**10-05-2024, శుక్రవారము**

### శ్రీలక్ష్మీనారాయణేష్టి

ఉ॥ గం.9:00లకు

దారిద్ర్యం అనేది అతి భయంకరమైన శాపం! దారిద్ర్యంనుండే అన్ని అశాంతులు పుడుతున్నాయి. వాటినుండే అన్ని అలజడులు మొదలవుతున్నాయి. ఈ చక్రం నుండి విడివడాలంటే ఏమి చేయాలి? ఈ దారిద్ర్యం అంతమైతే తప్ప లోకం సీమితంగా ఉండదు. అందుకే లోక కళ్యాణం కోసం బ్రహ్మ అడిగిన ప్రశ్న.. శ్లో॥ సర్వ దారిద్ర్య శమనం ఇష్టిమేకం సవిస్తరమ్ । తద్విధానాదికం బ్రూహి లోక కళ్యాణ హేతవే ॥ అని ఈ ప్రశ్నకు పరమకారుణీకుడైన పరమాత్మ ఉపదేశించిన విధానమే

"లక్ష్మీనారాయణేష్టి"

శో॥ యత్కృత్వాతు నరా భూమౌ లభస్తే సర్వ సంపద: !
దారిద్ర్య భయనిర్ముక్తా: మోదన్తే దివిజేన్త్రమమ్ ॥
సర్వ సౌభాగ్య భోగాదీన్ మహావైభవసంచయాన్ !!
ప్రాప్నువన్తిచతే శీఘ్రం అనేనైవ హికర్మణా ॥



## గ్రహపీడా నివారణకు

**11-05-2024, శనివారము**

### శ్రీనృసింహేష్టి

ఉ॥ గం.9:00లకు

శ్లో॥ ఉగ్రం వీరం మహావిష్ణుం। జ్వలంతం సర్వతోముఖం॥ నృసింహం భీషణం భద్రం మృత్యుమృత్యుం నమామ్యహమ్॥

మానవులు అందరూ గ్రహాలు పీడిస్తున్నాయని గాలి ఆవహించిందని ఏదో ప్రయోగం చేసారని, శారీరక పీడతోనో మన: పీడతోనో బాధలు పడుతుంటారు. ఆ పీడలనుండి తమను విడిపించుకోవటానికి, ఆ బాధలను వదిలించుకోవటానికి ఏదో దేవతను ఆశ్రయిస్తుంటారు. కానీ అనేక శాంతులు, అనేక ఉపశమనాలు అవసరంలేదు. పరమాత్మను గుర్తించక తమ కోరికలు తీరడమే ప్రధానంగా జీవించేవారు, వైదిక కర్మలనూ దానికే ఆచరించేవారంతా ఈ సమాజంలో దుష్టగ్రహాలే వారినిదుష్టరూపాలుగా మారుస్తాయి. వారు మనుష్యులను ఆవహించి అనేక దైహిక బాధలను, మనపీడలను కలిగిస్తూ ఉంటారు. ఆ దుష్ట శక్తులు తొలగించాలన్నా తత్పీడితులు వాటి బారినుండి బయటపడాలన్నా ఆచరించదగిన ఉత్తమ ప్రక్రియ " నృసింహేష్టి " శ్రీ నృసింహదేవుని కృపా కటాక్షాల వల్ల ఇహంలో మహా భోగ భాగ్యాలను అనుభవించి దీర్ఘాయుష్మంతులై, పరంలో స్వామి సన్నిధానాన్ని పొందుతారు.



## కాలసర్ప దోషనివారణ కొరకు

**12-05-2024, ఆదివారము**

### శ్రీవరాహేష్టి

ఉ॥ గం.9:00లకు

జగద్రక్షకుడు అయిన శ్రీమన్నారాయణుడి యొక్క దశావతారములలో ఒకొక్క అవతారము ఒకొక్క గ్రహమునకు అధిపతులు మన జాతక చక్రంలో అన్ని గ్రహములలో కల్లా అత్యంత బలమైన పాపగ్రహము రాహువుఈ రాహు గ్రహం మన జాతక చక్రంలో అనేక రకములైన ఇబ్బందులు కల్గించును. కాలసర్ప దోషంతో పాటు 72 రకములుగా రాహువు యొక్క స్పర్శ మన జాతకములో వుండును.

ఈరాహు గ్రహమునకు అధిపతి భూవరాహస్వామి ఈస్వామిని యజ్ఞ వరాహస్వామి అనికూడా వేదాలు చెప్పుచున్నవి. ఈ యజ్ఞ వరాహస్వామిని ఆరాధిస్తే భూ సంబంధమైన సమస్యలు జాతకంలో రాహుగ్రహ సంబంధమైన సమస్యలు పరిష్కారం అవుతాయి.ఈవరాహ యజ్ఞము ద్వారా సకలదోషములు తొలగించుకొని సుఖశాంతులు పొందవచ్చును.



## ఉన్నత విద్యాప్రాప్తికి

**13-05-2024, సోమవారము**

### శ్రీహయగ్రీవేష్టి

ఉ॥ గం.9:00లకు

" విద్య లేనివాడు వింత పసువు " " విద్య " అంటే కేవలం అక్షరాలు రావడంకాదు. ఎదురైన సమస్యను గుర్తించడం, భయపడకుండా ఎదుర్కోవడం, తెలివిగ పరిష్కరించుకోవడం. ధైర్యంతో ముందుకు సాగగలగడం, వీటిని కలిగించే తెలివినే "విద్య"అంటారు. విద్యార్థులకు, గృహస్థులకు, వ్యాపారులకూ.. వీరికి వారికని తేడాలేదు. అన్ని రంగాలలోని వారికి, అన్నిస్థాయిలలోని వారికి మంచి విద్య అవసరమే. దానిని అనుగ్రహించే"ఇష్టి" యే హయగ్రీవేష్టి.

శ్రీహయగ్రీవ ధ్యానము:
జ్ఞానానందమయం దేవం నిర్మలస్ఫటికాకృతిమ్!
ఆధారం సర్వవిద్యానాం హయగ్రీవ ముపాస్మహే!!
శ్రీహయగ్రీవ మంగళమ్:
సర్వవిద్యాస్వరూపాయ లక్ష్మీసంశ్లిష్టవక్షసే!
మధుపాసన లక్ష్యాయ హయగ్రీవాయ మంగళమ్!!

## సర్వవ్యాధి నిర్మూలనం సర్వవిధ యజ్ఞ సంరక్షణ



శ్రీసుదర్శనమూర్తి

**14-05-2024, మంగళవారము**

### శ్రీసుదర్శనేష్టి

ఉ॥ గం.9:00లకు

అందమైన దర్శనానికే "సుదర్శనం" అనిపేరు, మనకు అభీష్టమైన ఫలం ఆ " భగవంతుడే " అని విశ్వసించిన వారికి ఆ విష్ణు మార్గ ప్రదర్శనం చేయించేది ఆ సుదర్శనమే. అందుకే ఆ సుదర్శనాన్ని సర్వతోముఖ రక్షణకు సంకేతంగా శాస్త్రం బోధించింది.
" యజ్ఞ సంరక్షణార్థం హి ఇష్టిం కుర్యాత్ సుదర్శనం " అని పరమాత్మ చెప్పిన విధానమే ఈ సుదర్శనేష్టి దీనిని ఆచరించిన వారి జీవనానికి అద్భుతమైన రక్షణచక్రం లభిస్తుంది. ఈ ఇష్టిని ఆచరించేవారి జీవన యజ్ఞమంతా నిరంతరాయంగా సాగుతుంది. ఈ ఇష్టి ప్రసాదాన్ని స్వీకరిస్తే చాలు! ఆది వ్యాధులన్నీ అంతమౌతాయి. అందుకే ఈ " సుదర్శనేష్టి " ఆచరించుదాం. స్వామి రక్షణలో ఆనందంగా జీవించుదాం.

## బ్రహ్మోత్సవములలో కైంకర్య వివరములు

| | |
|---|---|
| 1. బ్రహ్మోత్సవము 5రోజులు మరియు ఇష్టి హవనములు తదియారాధన అన్నికార్యక్రమాలలో అన్వయింపచేసి చివరలో వేదికపై సన్మానము చేయబడును | 30,116/- |
| 2. బ్రహ్మోత్సవములలోను మరియు ఇష్టి యజ్ఞములలోను అన్వయించుకొనుటకు | 15,116/- |
| 3. బ్రహ్మోత్సవములలో మాత్రము అన్ని కార్యక్రమములలో అన్వయించుటకు | 10,116/- |
| 4. 5 ఇష్టి హవనములలో అన్వయించుటకు | 7,516/- |
| 5. ఒక ఇష్టి హవనములో అన్వయించుటకు | 2,116/- |
| 6. ఒకరోజు ప్రసాద కైంకర్యము | 1,116/- |
| 7. ఒకరోజు అమ్మవార్లకు పుష్పకైంకర్యము | 10,116/- |
| 8. ఒకరోజు యాగశాలలో సామూహిక కుంకుమార్చన | 151/- |

**ఇష్టి హవనములలో పాల్గొను భక్తులకు ఇష్టిడాలరు, శేషవస్త్రము, మహాకుంభ జలము, నారికేళము, ఇష్టిప్రసాదము ఇవ్వబడును.**
**ప్రతిరోజు యాగశాలలో సామూహిక కుంకుమార్చనలు ఉ॥ గం.9:00లకు జరుగును.**

# వాహనసేవలు



09-05-20224, గురువారము
సా॥ గం.7:00లకు
**తిరుచి పల్లకి సేవ**

12-05-2024, ఆదివారము
ఉ॥ గం.10:00లకు
**హనుమత్ వాహన సేవ**





10-05-2024, శుక్రవారము
ఉ॥ గం.10:00లకు
**శేష వాహన సేవ**

12-05-2024, ఆదివారము
సా॥ గం.7:00లకు
**గరుడ వాహన సేవ**





10-05-2024, శుక్రవారము
సా॥ గం.7:00లకు
**హంస వాహన సేవ**

12-05-2024, ఆదివారము
రా॥ గం.10:00లకు
**అశ్వ వాహన సేవ**






11-05-2024, శనివారము
ఉ॥ గం.10:00లకు
**సూర్యప్రభ వాహన సేవ**

13-05-2024, సోమవారము
ఉ॥ గం.10:00లకు
**సింహ వాహన సేవ**






11-05-2024, శనివారము
సా॥ గం.7:00లకు
**చంద్ర ప్రభ వాహన సేవ**

14-05-2024, మంగళవారము
ఉ॥ గం.10:00లకు
**కల్ప వృక్ష వాహన సేవ**





11-05-2024, శనివారము
సా॥ గం.7:00లకు
**గజ వాహన సేవ**



13-05-2024, సోమవారము
సా॥ గం.7:00లకు
**పెద్ద రథోత్సవం**

15-05-2024, బుధవారము
సా॥ గం.7:00లకు
**చిన్నరథోత్సవం**



## PARTICIPATE IN BELOW POOJA AND GET BLESSED

| Date / Day | Pooja | Time | Amount |
|---|---|---|---|
| 09-05-2024 | UTSAVANGA SNAPANAM | 9:30 AM | 251/- |
| THURSDAY | ANKURARPANA | 6:00 PM | |
| | PALLAKI SEVA | 6:30 PM | |
| 10-05-2024 | EVERY DAY SUPRABHATAM | 5:00 AM | |
| FRIDAY | SAHASRANAMARCHANA | 6:00 AM | 101/- |
| | SRI LAKSHMINARAYANESHTI | 9:00 AM | 2116/- |
| | SESHAVAHANA SEVA | 10:00 AM | |
| | DWAJAROHANAM | 10:00 AM | 216/- |
| | HAMSA VAHANA SEVA | 7:00 PM | |
| 11-05-2024 | SAHASRA NAMARCHANA | 6:00 AM | 101/- |
| SATURDAY | SRI NRISIMHESHTI | 9:00 AM | 2116/- |
| | ABHISHEKAM | 9:30 AM | 251/- |
| | SURYAPRABHA VAHANAM | 10:00 AM | |
| | EDURUKOLU USTAVAM | 7:00 PM | |
| | GAJAVAHANA SEVA, CHANDRAPRABHA VAHANA SEVA | 7:00 PM | |
| 12-05-2024 | SAHASRA PUSHPARCHANA | 6:00 AM | 101/- |
| SUNDAY | SRI VARAHESHTI | 9:00 AM | 2116/- |
| | ABHISHEKAM | 9:30 AM | 251/- |
| | HANUMATHVAHANA SEVT | 10:00 AM | |
| | SRI LAKSHMINARAYANA KALYANAM | 7:00 PM | 501/- |
| | GARUDAVAHANA SEVA | | |
| | ASHWAVAHANA SEVA (DOOPOTSAVAM) | 10:00 PM | |
| 13-05-2024 | SAHASRA PUSHPARCHANA | 6:00 AM | 101/- |
| MONDAY | SRI HAYAGRIVESHTI | 9:00 AM | 2116/- |
| | ABHISHEKAM | 9:30 AM | 251/- |
| | SIMHA VAHANA SEVA | 10:00 AM | |
| | RATHOSTAVAM | 7:00 PM | |
| 14-05-2024 | SRI SUDARSANESHTI | 9:00 AM | 2116/- |
| TUESDAY | KALPAVRUKSHA VAHANAM | 10:00 AM | |
| | MAHA POORNAHUTHI, CHURNOTSAVAM, | 10:30 AM | |
| | ABHISHEKAM | 11:00 AM | 251/- |
| | SRIPUSHPAYAGAM | 7:00 PM | 251/- |
| | DWADASHARADHANA | 9:00 PM | |
| 15-05-2024 | ASHTOTHRA SHATHA KALASHABHISHEKAM | 7:00 AM | 1116/- |
| WEDNESDAY | KUMBAPROKSHNA | 11:30 AM | |
| | CHINNA RADHOTSAVAM | 7:00 PM | |

**ఇష్టి సహిత బ్రహ్మోత్సవ పూజా కార్యక్రమములలో అన్వయించుకొనుభక్తులు సాంప్రదాయ వస్త్రములు ధరించిరావలయును.**

Ashtalakshmi Devalayam Committee
SBI Alakapuri Branch
A/c.No: 62450945493
IFSC CODE : SBIN0020790

email: aldchairman@gmail.com
web site: www.ashtalakshmitemple.co.in
Ph: Ph: 040-24030888, 8297558888,8142459888

Deltas
Household Lifestyle Product

డెల్టాస్ "శ్రీ హరి పంచ తులసి"
అడిగి మరీ కొనండి.

CLINICALLY TESTED*
UNIQUE BLEND OF BASILS
15ml

|| శ్రీ హరి ||
పంచ తులసి®
డ్రాప్స్

PATENTED

ప్రతి రోజూ త్రాగండి,
ఆరోగ్యంగా వుండండి.

త్రాగే నీటిని ఆల్కలైన్ చేయడంలో మరియు రోగ కారక క్రిముల నుండి త్రాగునీటి శుద్ధికి సహాయపడుతుంది.

జీర్ణ కోశ మరియు శ్వాస కోశ వ్యవస్థలను ఆరోగ్యంగా ఉంచటానికి సహాయపడుతుంది.

రోగ నిరోధక శక్తిని పెంచి కరోనా దుష్ప్రభావాలను ధీటుగా ఎదుర్కొని మరియు కరోనా తర్వాత శరీరంలో చోటుచేసుకున్న ఆరోగ్య సమస్యలను కూడా ధీటుగా ఎదుర్కొని శరీర ఆరోగ్య వృద్ధికి సహాయపడుతుంది.

శ్రీహరి పంచ తులసి యాంటీఆక్సిడెంట్లను వృద్ధి చేయడంలో సహాయపడుతుంది.

ఒక గ్లాస్ నీటిలో ఒక చుక్క కలుపుకొని త్రాగండి.
ఒక లీటర్ నీటిలో 5 చుక్కలు కలుపుకొని త్రాగండి.




శ్రీహరి పంచతులసి చుక్కలు మరియు చప్పరించే బిళ్ళలు(లాజెంజెస్) సహజ రోగనిరోధక శక్తి పెరుగుదలకు సహాయపడతాయి.

అన్ని మెడికల్ షాపులు మరియు ఆయుర్వేదిక్ షాపులలో లభించును.

Shop Now : www.deltascart.com

Certified by : USOCA, GMP+, WHO-GMP

For details contact : +91 97028 22222

Available in: amazon | Flipkart

suvarchala-23743525